క్లుప్తంగా

సర్రాజు కుటుంబానికి పరామర్శ



సర్రాజు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న బీవీ రాజు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు

ఆకివీడు: సమాజ శ్రేయస్సుకు తన శక్తి వంచన లేకుండా కృషి చేసి, ప్రజల మనస్సులో నిలిచిన క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు చిరస్మరణీయుడని బీవీ రాజు విద్యాసంస్థల చైర్మన్ విష్ణురాజు నివాళులర్పించారు. భీమవరంలోని ఆదర్శ నగర్‌లోని సర్రాజు నివాసం వద్దకు వెళ్లి బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల అభివృద్ధే ధ్యేయంగా పని చేశారని చెప్పారు. మనసున్న వ్యక్తిగా జీవించారని విష్ణురాజు అన్నారు. పరామర్శించిన వారిలో పెన్మెత్స సూర్యనారాయణరాజు, కంతేటి వెంకట్రాజు ఉన్నారు.

ఇళ్లు తొలగించవద్దని వినతి



శాసనమండలి చైర్మన్ మోషేనురాజుకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: పట్టణంలోని గరగపర్రురోడ్డులోని లంకపేటలోని రోడ్డు ప్రక్కన ఎన్నో ఏళ్లుగా నివాసముంటున్న పేదల ఇళ్లు తొలగించకుండా చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేనురాజుకు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా 75 కుటుంబాలు రోడ్డుపక్కన నివాసముంటున్నాయని రోడ్డు విస్తరణ పేరుతో ఇళ్లు తొలగిస్తే ఆయా కుటుంబాలు ఇబ్బందులు పడతాయన్నారు. దీనికి స్పందించిన మోషేనురాజు మాట్లాడుతూ బాధితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్, పత్తి శంకర్, యడ్ల పుష్పావతి, మైనం చంద్రకళ, జ్యోతి, కబీర్ తదితరులు పాల్గొన్నారు.


ఆహ్లాదకరంగా తెప్పోత్సవం



కోలమూరులో తెప్పోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఉండి: మండలంలోని కోలమూరు ఉన్న సంతాన గోపాలస్వామి కళ్యాణమహోత్సవాల్లో భాగంగా చివరి రోజు మంగళవారం రాత్రి నిర్వహించిన తెప్పోత్సవం కన్నుల పండుగలా నిర్వహించారు. బాణసంచా, మంగళవాయిద్యాల మధ్య నిర్వహించిన తెప్పోత్సవాన్ని భక్తులు వీక్షించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కమిటీ ప్రతినిధులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

మహిళా సాధికారత ద్వారా ఉన్నత శిఖరాలు



యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న దృశ్యం

సాక్షి, భీమవరం: మహిళా సాధికారత ద్వారా ఉన్నత శిఖరాలు అధిష్టించి దేశం గర్వించదగిన స్థాయికి ఎదగాలని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎంఎస్ రామారావు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం రీజనల్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ముందుగా మహిళా ఉద్యోగినులతో కేక్ కట్ చేయించారు. అనంతరం బ్యాంక్‌లో ప్రతిభ కనబర్చిన మహిళా ఉద్యోగులు, సిబ్బందిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్వాతి, నిర్మలాజ్యోతి, చీఫ్ మేనేజర్ రామమోహనరావు, శ్రీధర్, మురళి, నాయక్ పాల్గొన్నారు.

పెంటపాడులో స్వచ్ఛ సంకల్పం

పెంటపాడు: ప్రజలు వ్యక్తిగత ఆరోగ్యం, ఇంటి శుభ్రతతో పాటు, పరిసరాల శుభ్రతకు కూడా అధికప్రాధాన్యత ఇవ్వాలని పెంటపాడు సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ పేర్కొన్నారు. పెంటపాడు గ్రామంలో 7వ రోజు స్వచ్ఛ సంకల్పం పురస్కరించుకొని బుధవారం పలు వార్డులను శుభ్రం చేశారు. సర్పంచ్ తాడేపల్లి సూర్యకళ ఆధ్వర్యంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు రెండు వార్డుల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించేందుకు పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణల సూచనల మేరకు వారంలో రెండు రోజుల పాటు ఈ కార్యక్రమం నిరంతరాయంగా చేస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి నల్లమిల్లి విజయానందరెడ్డి, కర్రి వరహాలరెడ్డి, ఉప సర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

జగన్ పాలనలోనే మహిళలకు కొండంత అండ

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్



ఉండిలో మహిళలను సత్కరిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



భీమవరం ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో కలెక్టర్ ప్రశాంతిని సత్కరిస్తున్న దృశ్యం

ఉండి: రాష్ట్రంలో మహిళలకు కొండంత అండగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు గుడాబత్తుల సుబ్బారావు ఆధ్వర్యంలో బుధవారం ఉండిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలను పీవీఎల్ చేతులమీదుగా ఘనంగా సత్కరించారు. మహిళలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు లభిస్తున్న గౌరవం దేశంలో మరెక్కడా లేదన్నారు. సంక్షేమ పథకాలు మహిళల పేరుతో అందిస్తూ వారిని తల ఎత్తుకునేలా, కుటుంబంలో గొప్ప గౌరవం లభించేలా ముఖ్యమంత్రి చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు రణస్తుల కనక దుర్గ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, ఆకివీడు రూరల్ సీఐ గీతాకృష్ణ దంపతులు ,రాష్ట్ర డైరెక్టర్‌లు కొవ్రపాటి అనిత, గులిపల్లి అచ్చారావు, సర్పంచ్ కమతం సౌజన్య, బెనర్జీ, ఉపసర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్‌వర్మ, మండల పార్టీ అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తదితరులు పాల్గొన్నారు.

అన్నిరంగాల్లో సత్తా చాటుతున్న మహిళలు

సాక్షి, భీమవరం: మహిళలు అన్ని రంగాల్లోని ప్రాధాన్యతను చాటుతున్నారని రానున్న రోజుల్లో మహిళలకే అధిక ప్రాధాన్యత ఉంటుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బుధవారం భీమవరం ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో లయన్స్ క్లబ్, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఇటీవల కాలంలో మహిళలు పురుషులతో సమానంగా కొన్ని రంగాలలో వారిని మించి కూడా ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. లయన్స్ పాస్ట్ గవర్నర్స్ డాక్టర్ సీహెచ్ సత్యనారాయణమూర్తి(బాబ్జి), సిహెచ్ కృష్ణంరాజు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన మహిళలకు పెద్ద ఎత్తున సత్కారాలు జరుగుతున్నాయన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రశాంతి, అంబుల వైష్ణవి, కబడ్డీ జాతీయ క్రీడాకారిణి వంగా సుమలత, కరోనా సమయంలో మహిళలకు వైద్యసేవలందించిన ఆకివీడుకు చెందిన డాక్టర్ బి కవిత, కళాశాల విద్యార్థిని జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ క్రీడాకారిణి ఒకా సాత్విక, అత్యధిక ప్యాకేజీతో క్యాంపస్ సెలక్షన్స్‌లో ఉద్యోగం సాధించిన పులపర్తి జాన్సీలను ఘనంగా సత్కరించారు. కళాశాల ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు, భీమవరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు నందమూరి రాజేష్, బీహెచ్‌వీఎస్ లక్ష్మి, భువనేశ్వరి పాల్గొన్నారు.

మహిళల ఆనందానికి జగన్ పాలనే కారణం

సాక్షి, భీమవరం: ప్రపంచ మహిళా దినోత్సవాన్ని రాష్ట్రంలోని మహిళలు ఆనందంగా జరుపుకోడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలనే కారణమని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల అన్నారు. బుధవారం ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా భీమవరంలో పార్టీ మహిళా నాయరాంద్రుతో కలసి ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న సంక్షేమ పథకాలన్నీ మహిళలపేరుతో అమలుచేసి మహిళలకు ఆర్థిక భరోసా కల్పించారన్నారు. అనంతరం ఉమాబాలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిలకపాటి సునీత, పాలవెల్లి మంగ, నల్లం రత్నకుమారి, చికిలే మంగతాయారు, వేండ్ర విజయదుర్గ, కానుబోయిన వెంకటరమణ, ముల్లి రాఘవమ్మ, జాలె సునీత తదితరులు పాల్గొన్నారు.

వివిధ సంఘాల ఆధ్వర్యంలో..

సాక్షి, భీమవరం: పట్టణంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం వివిధ ప్రజా సంఘాలు, విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను సత్కరించారు. యూటీఎఫ్ కార్యాలయంలో సీఐటీయూ, ఐద్వా, యూటీఎఫ్, ఎస్ఎఫ్ఐ, జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా శ్రామికమహిళా కన్వీనర్ డి కల్యాణి, ఐద్వా జిల్లా కార్యదర్శి పి పూర్ణ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ఏఐటీయూసీ, సీపీఐ నిర్వహించిన కార్యక్రమంలో చెల్లబోయిన రంగారావు, నీలపు శ్రీను, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ముందడుగు వేసినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని డాక్టర్ ఇర్రింకి లక్ష్మి, న్యాయవాది ఎన్ సత్యవిజ్ఞానదేవి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భీమవరం ప్రధాన తపాలా కార్యాలయంలో పోస్టల్ సీనియర్ సూపరింటెండెంట్ పి బాలసుబ్రహ్మణ్యం నేతృత్వంలో లక్ష్మి, సత్యవిజ్ఞానదేవి, తపాలాశాఖ అభివృద్ధికి పాటుపడిన మహిళా ఉద్యోగులను సత్కరించారు.

కాళ్లలో..

కాళ్ల: మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని కోపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకటరమణ మాట్లాడుతూ ఎక్కడ స్త్రీ గౌరవిస్తారో సమాజం అక్కడ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రతి మహిళా ఉద్యోగులను పిలిచి సత్కరించడం శుభపరిణామం అన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో కాళ్ల ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, పీహెచ్‌సీ డాక్టర్ పి.రమామహేశ్వరి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.జయసింధు, ఎంఈఓ ఏ.రవీంద్ర, యూటీఎఫ జిల్లా కోశాధికారి పట్టాభి రామయ్య, కార్యదర్శి రామకృష్ణంరాజు, మండల అధ్యక్షుడు రాజమౌళి కోటేశ్వరస్వామి పాల్గొన్నారు. అలాగే మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఏలూరుపాడు కెనరా బ్యాంక్, ఏలూరుపాడు లయన్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభ ఉన్న విద్యార్థులకు, పేద విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేశారు. కా కార్యక్రమంలో ఏలూరుపాడులయన్స్ క్లబ్ అధ్యక్షుడు మంతెన రవి వర్మ, ఆర్ సీ ఆర్‌వీ ఎస్ రాజుపాఠశాల హెచ్‌ఎం అనురాధ వైఎస్సార్ సీపీ మండల యూత్ అధ్యక్షుడు కటారి లక్ష్మిపతి రాజు పాల్గొన్నారు.

ఆకివీడులో...

ఆకివీడు: వంటింటి నుంచి అంతరిక్షయాత్రల వరకూ మహిళ తన మేథస్సును వ్యాపింపజేసిందని మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు మోరా జ్యోతి చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదర్శ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం దుంపగడపలోని రైస్ మిల్లు వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతితో పాటు రిటైర్డు హెచ్‌ఎం కాకర్ల రాజరాజేశ్వరిని సత్కరించారు. జ్యోతి మాట్లాడుతూ సీఎం జగన్ సారథ్యంలో రాష్ట్రంలో మహిళాసాధికారిత విజయవంతంగా నడుస్తోందన్నారు. కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు ఎండీ. అహ్మద్, పీ.మురళీరాజు, నేరెళ్ల రామచెచయ్య, రోశయ్య, ఓలేటి శ్రీను పాల్గొన్నారు. మండలంలోని పెదకాపవరం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పుచ్చకాయల రాజేశ్వరమ్మ, శేషమ్మ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ.ఎస్.కాంతం, విశ్రాంతి హెచ్‌ఎం కె.రాజరాజేశ్వరి, పుచ్చకాయల బ్రహ్మాజీ డిగ్రీ, ఇంటర్, డిప్లమా చదువుతున్న విద్యార్థినులు 21 మందికి రూ. 5 వేలు చొప్పున రూ. 1.05లక్షలు సొమ్ము పంపిణీ చేశారు. అలాగే ఐద్వా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని కార్యదర్శి ఉదయ కుమారి అధ్యక్షతన నిర్వహించారు.

పాలకోడేరులో..

పాలకోడేరు: విస్సాకోడేరులో సెయింట్ జాన్సన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులను సత్కరించారు. డీఆర్ స్వర్ణలత, సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, ఎంపీపీ చంటి రాజు, వైస్ ఎంపీపీలు సోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మి తులసి పాల్గొన్నారు.

సహనానికి ప్రతిరూపం మహిళ

భీమవరం(ప్రకాశం చౌక్): సహనానికి ప్రతిరూపం మహిళా అని, భూదేవి అంతా ఓర్పు మహిళకే ఉంటుందని పద్మశ్రీ డాక్టర్ ఎంఆర్ రాజు అన్నారు. జిల్లా సర్వోదయ మండలి, శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని గాంధీ కస్తూరిబా మహిళా కేంద్రంలో నిర్వహించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ గతవారం రోజులుగా మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించి, 15 మంది విశిష్ట మహిళా సేవాతత్పరులను ఘనంగా సత్కరించామన్నారు. ఈసందర్భంగా వసుధఫౌండేషన్ ద్వారా అరుణోదయ మనో వికాస కేంద్రానికి రూ.లక్ష విరాళం, కస్తూరిబా మహిళా కేంద్రానికి నాలుగు కుట్టు మెషీన్లు, సాహసబాల వినూత్నను గోల్డ్ మోడల్స్ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ డి నిర్మలజ్యోతి, అల్లూరి సీతారామరాజు సేవా కేంద్రం మాజీ అధ్యక్షులు కనుమూరి సత్యనారాయణరాజు, వసుధ ఫౌండేషన్ మంతెన కృష్ణంరాజు, వై.వర్ధని, అధ్యాపకులు నాచు శ్రీవల్లి, ఛాయా దేవి పాల్గొన్నారు. అలాగే ఏపీఎస్ఆర్టీసీ పశ్చిమగోదావరి జిల్లా కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రజారవాణా అధికారి ఏ.వీరయ్య చౌదరి మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో మాదిరిగానే మహిళా ఉద్యోగులకు కూడా తమ సంస్థ సముచితస్థానం కల్పించిందని, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహిళా ఉద్యోగులను సత్కరించారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ లా కాలేజ్ చిత్రబాను, పర్సనల్ ఆఫీసర్ ఎల్.గీతా వాణి, భీమవరం డిపో మేనేజర్ ఎస్.గిరిధర్ కుమార్, జిల్లా వాణిజ్య విభాగం అధికారి వి. నరసింహమూర్తి పాల్గొన్నారు.



భీమవరంలో గూడూరి ఉమాబాలను సత్కరిస్తున్న దృశ్యం



సర్వోదయ మండలి, విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మహిళల సత్కరిస్తున్న దృశ్యం



కాళ్ల ఎంపీపీ శిరీషను సత్కరిస్తున్న డీఈఓ వెంకటరమణ



మండల మహిళా సమాఖ్య మాజీ అధ్యక్షురాలు మోరా జ్యోతి, రిటైర్డు హెచ్‌ఎం కె.రాజరాజేశ్వరిలను సత్కరిస్తున్న దృశ్యం

బీసీల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం



సమావేశంలో మాట్లాడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్

భీమవరం(ప్రకాశం చౌక్): బీసీల అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడె యుగంధర్ అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం బీసీలకు ప్రాధాన్యత కల్పించి రాష్ట్రవ్యాప్తంగా బీసీలకు 11 ఎమ్మెల్సీ స్థానాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. స్థానిక పదవులైన ఎంపీటీసీ, జెడ్పీటీసీ, పంచాయతీ సర్పంచ్ వంటి అనేక పదవులను బీసీలకు కేటాయించి బీసీల పక్షపాతగా ముద్ర వేసుకున్నారన్నారు. జిల్లాలో బీసీ వర్గాలకు రెండు ఎమ్మెల్సీ స్థానాలను కల్పించడం సంతోషం అన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా బీసీలు ఆయా ప్రభుత్వాలకు వెనుకబడిన కులాలుగా కాకుండా వెన్నెముకగా నిలుస్తున్నాయన్నారు. బీసీల కోసం పోరాటాలను చేసి బీసీల అభ్యున్నతికి పాటుపడుతున్న వారిలో ఆర్.కృష్ణయ్య అగ్రస్థానంలో నిలిచారన్నారు. తెలంగాణ ప్రాంత వాసి అయినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న ఆర్. కృష్ణయ్య 139 బీసీ కులాల కు న్యాయం జరిగే విధంగా చేస్తున్న పోరాటాలను చూసి జగన్‌మోహన్ రెడ్డి ఆయనకు రాజ్యసభ ఇచ్చి గౌరవించారన్నారు. ఈనెల 25న రాజమండ్రిలో తలపెట్టిన బి.సి. గర్జనకు బీసీలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

కోడే వీరమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు సత్కారం

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కోడే వీరమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో 18 వార్డులోని సేవా సమితి కార్యాలయంలో సేవా సమితి అధ్యక్షులు కోడే యుగంధర్, పంచారామ క్షేత్రం చైర్మన్ కోడే విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలను ఘనంగా సత్కరించారు. కటిక శ్రీదేవి, నాచు శ్రీవల్లి, సంధ్య నానాజీ, సోమతుల నీల ఈశ్వరి, భోగిరెడ్డి మంజుల, గిడుతురి రత్నం, మాధవి లత, అన్నామణి. శేష రాజ్యం, జయలను ఘనంగా సత్కరించారు.

స్త్రీ స్వశక్తితో ఎదగాలి



మహిళలకు కుట్టు మెషీన్లు, గ్రైండర్లు, విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆకివీడు: మహిళలు స్వ శక్తితో ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని లయన్స్ జోన్ చైర్మన్ నేరెళ్ళ రామ చెంచయ్య చెప్పారు. మండలంలోని దుంపగడప గ్రామంలో ఆదర్శ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్లు, గ్రైండర్లు, విద్యార్థినులకు సైకిళ్లు బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ ఆదర్శ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు ఎండీ అహ్మద్, పత్తి రమేష్, ఇంటి సత్యనారాయణ, గొంట్లా కృష్ణ, పి.మురళీరాజు, నేరెళ్ల రామ రోశయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉండిలో..

ఉండి: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం ఉండి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పలువురి ఆర్థిక సహాయంతో మహిళలకు కుట్టుమిషన్,గ్రైండర్,విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ చేశారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు గొట్టుముక్కల రాము, కలిదిండి సీతారామరాజు ఆధ్వర్యంలో ఎన్నార్పీ అగ్రహారంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ మాజీ సర్పంచ్, లయన్స్‌క్లబ్ నాయకురాలు కన్నెగంటి రూత్‌కళను క్లబ్ ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో గాదిరాజు రంగరాజు, హరినాథరాజు, బ్రహ్మానందం, కాగిత మహంకాళి తదితరులు పాల్గొన్నారు.

శైవక్షేత్రాన్ని దర్శించిన గేయ రచయిత అనంతశ్రీరామ్



శ్రీబాలాత్రిపుర సుందరీ అమ్మవారిని దర్శించుకుంటున్న గేయ రచయిత అనంతశ్రీరామ్

తాడేపల్లిగూడెం రూరల్ : మండలంలోని వీరంపాలెం శ్రీబాలాత్రిపుర సుందరీ పీఠాన్ని బుధవారం గేయ రచయిత చేగొండి అనంతశ్రీరామ్, పారిశ్రామికవేత్త గారపాటి తపన చౌదరి దర్శించుకున్నారు. తొలుత వారికి ఆలయ వ్యవస్థాపకులు గరిమెళ్ల వెంకటరమణ శాస్త్రి ఆధ్వర్యంలో అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలా త్రిపుర సుందరీ అమ్మవారికి పూజలు జరిపించారు. అనంతరం అమ్మవారి చిత్రపటాన్ని, శాలువా కప్పి, అనంతశ్రీరామ్, తపన చౌదరిని సత్కరించారు.

వైభవంగా సత్యదేవుని కల్యాణం



సత్యదేవుని కల్యాణ వేడుకలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, తదితరులు

తాడేపల్లిగూడెం అర్బన్: అన్నవరం రమాసత్యనారాయణ స్వామి (శ్రీసత్యదేవుడు) వారి శాంతి కల్యాణం బలుసులమ్మ అమ్మవారి కల్యాణ మండపంలో బుధవారం ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ సత్యదేవుని రథం మంగళవారం రాత్రి పట్టణానికి చేరుకొని బలుసులమ్మ అమ్మవారి నూతన కల్యాణ మండపంలో సత్యదేవుని కల్యాణ ఏర్పాట్లును చేశారు. అన్నవరం దేవస్థానం నుంచి వచ్చిన వేదపండితులు, అర్చకులు స్వామివారికి శాస్త్రోక్తంగా కల్యాణం చేశారు. కల్యాణం ప్రారంభంలో ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడేపల్లిగూడెం పట్టణ పరిసర ప్రాంతాలు సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రజలందరూ ఆనందంగా ఉండాలనే తలంపుతేనే సత్యదేవుని కల్యాణాన్ని నిర్వహిస్తున్నామన్నారు. దేవస్థానం వేదపండితులు శివరామశర్మ, పురుషోత్తమ శర్మ అర్చకులు ఇంద్రగంటి సుధీర్, పవన్‌లు సత్యదేవుని వేదమంత్రాలతో కల్యాణాన్ని నిర్వహించారు. కల్యాణ కార్యక్రమాలను దేవసానం ఈఓ దామెర కృష్ణారావు, ఆలయ ఇన్‌స్పెక్టర్ సీతారామయ్యలు పర్యవేక్షించారు.

మీనవిల్లూరులో ఫ్యామిలీ ఫిజీషియన్ సేవలు



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న సర్పంచ్ చింతపల్లి లక్ష్మి దంపతులు

పెంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న వృద్ధులు, చిన్నారి విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మీనవిల్లూరు గ్రామ సర్పంచ్ చింతపల్లి లక్ష్మి కోరారు. వైద్యాధికారి డాక్టర్ రాజేంద్ర వృద్ధులు, చిన్నారులైన 178 మందికి పరీక్షలు చేసారు. అవసరమైన వారికి కళ్లజోళ్లు పంపిణీ చేసారు. బీసీ సంఘ నాయకులు చింతపల్లి శ్రీనివాస్, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. జగనన్న ఫ్యామిలీ వైద్యసేవలు, వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాల్లో భాగంగా ఆకుతీగపాడు గ్రామంలో మంగళ, బుధవారాల్లో ముదునూరు పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ కిరణ్మయి వైద్యపరీక్షలు చేసారు.ఈ కార్యక్రమంలో డా.వై. రాజేంద్రప్రసాద్ సూపర్‌వైజర్ ప్రసాద్, సత్యనారాయణ, వై. సునంద, వీవీ రత్నం రమణ, విజయ శాంతి, 104 డీఈవో మహేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.